## ధరణితో క్షణంలో రిజిస్ట్రేషన్లు



పాలకుర్తి, నవంబర్ 21 : ధరణి వచ్చినందుకే క్షణంలో రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే పొద్దున్నే కొడకండ్లకు పోయి బ్యాంకులో చలాను తీసుకోవాల్సి వచ్చేది. గంటల తరబడి పడిగాపులు పడే వాళ్లం. పని కాకపోతే తిరిగి ఇంటికి వచ్చే సరికి రాత్రయ్యేది. మరుసటి రోజు మళ్లీ పోవాల్సి వచ్చేది. ఇట్లా మస్తు ఇబ్బందులు పడ్డం. అక్కడ టీ, టిఫిన్‌లకు, భోజనానికి ఇలా అనేక డబ్బులు ఖర్చు అయ్యేవి. ధరణి వచ్చిన తరువాత మండలంలోనే ఎలాంటి ఇబ్బంది లేకుండా సమయానికి రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఖర్చు కూడా తక్కువే అవుతోంది. ఇలాంటి సులువుగా ఉన్న ధరణి తీసేస్తే రైతులు అరిగోస పడుతారు. కాంగ్రెస్ వచ్చి ధరణి తీసేస్తే మళ్లీ అదే గతి వస్తది.

***- అజ్మీర వెంకన్న, రైతు, హాట్యీతండా, మల్లంపల్లి, పాలకుర్తి***

## రైతులు బాగుపడుడు కాంగ్రెస్‌కు ఇష్టం లేదు



దేవరుప్పుల, నవంబర్ 21 : మూడు గంటల కరెంటిస్తే సాపెలుపు బీడు తడువదు.. అసలు రైతులు బాగుపడుడు కాంగ్రెస్ పార్టీకి ఇష్టముండదు. ఎనుకటి నుంచి ఇదే తంతు. వాళ్లిచ్చే కరెంటుకు తెల్లందాకపొద్దుందాక బావులకాడికి పోవాలే. పురుగు బూసి కుట్టి చావాలే. రైతులు ఇప్పుడు సుఖంగ బతుకుతున్నరు. వాళ్ల కండ్లు రైతుల మీద పడ్డయి. రేవంత్‌రెడ్డి అంటోడు మూడడుగుల పొడుగుంటడట.. ఇటు మూడు గంటల కరెంటంటడు. మరోదిక్కు 10హెచ్‌పీ మోటరంటడు. 10హెచ్‌పీ మోటరు నీళ్లు గుంచి పోస్తే భూమిల నీళ్లుంటయా. ఎవుసం తెల్వని మాటలవి. వాని మూడు గంటల కరెంటొద్దు, 10హెచ్‌పీ మోటరొద్దు. ఉన్నదున్నట్టు ఉండాలంటే మా ఓటు కేసీఆర్‌కే ఏస్తం. కేసీఆర్‌తోని జనం బాగుపడుతున్నరు. కారు గుర్తుకు ఓటేసుడే.

***- జటంగి భిక్షపతి, సింగరాజుపల్లి, దేవరుప్పల మండలం***





మాట్లాడుతున్న బీఆర్‌ఎస్‌వీ విద్యార్థి సంఘం, ఓయూ జేఏసీ నేతలు

## 'ఎర్రబెల్లి'ని ఆదరిస్తే మరింత అభివృద్ధి

**బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సుధీర్‌కుమార్, డా.వెంకటేశ్**

పెద్దవంగర, నవంబర్ 21 : కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లేస్తే మళ్లీ ఆంధ్రోళ్ల పెత్తనమేనని, బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి దయార్‌రావుకు ఓటేస్తేనే అన్ని విధాల అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బీ సుధీర్‌కుమార్, డాక్టర్ వీ వెంకటేశ్ తెలిపారు. మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావు గెలుపు కోరుతూ బీఆర్‌ఎస్‌వీ, ఓయూ జేఏసీ విద్యార్థి సంఘ నాయకులు మద్దతు ప్రకటించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పచ్చని తెలంగాణ ప్రజల్లో చిచ్చు పెట్టాలని, తెలంగాణ వ్యతిరేకులంతా ఏకమతున్నారని చెప్పారు. వారి ఉచ్చులో పడకుండా బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు గోపాల్‌దాసు హరినాథ్, అందె రవి, రామకృష్ణ, గోపాల్‌దాసు యాకస్వామి పాల్గొన్నారు.



12వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## దయాకర్‌రావు గెలుపు కోరుతూ ప్రచారం

తొర్రూరు, నవంబర్ 21 : మున్సిపాలిటీ పరిధిలోని 2, 12వ వార్డులో వైస్‌చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు శంకరబోయిన యాకయ్య, వార్డు ఇన్‌చార్జి రాపాక శేఖర్ ఆధ్వర్యంలో పాలకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి దయాకర్‌రావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు బాల్నె జ్యోతి, ఉపాధ్యక్షులు బాల్నె శీను, చిదిరాల రవి, చిట్యాల శంకర్, కార్యదర్శి నడిగడ్డ యాదగిరి, గూబ రాము, పైడ్ల వెంకటయ్య, చింతల ఉపేందర్, పులిపాటి శ్రీనివాస్, నడిగడ్డ శ్రీనివాస్, గూబ వెంకన్న, మడిపెద్ది శంకర్, చలువాది సత్యనారాయణ, చెర్లపాలెం బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులు చిట్టిమల్ల మహేశ్, గూడెల్లి శేఖర్, బొలగని వెంకన్న, ధర్మారపు సతీశ్ పాల్గొన్నారు.

**సొంత గూటికి చేరిన ఉపసర్పంచ్ బికోజీ**

దేవరుప్పుల : మండలంలోని లకావత్ తండా ఉపసర్పంచ్ అజ్మీరా బికోజీ కి డబ్బుల ఎరవేసి కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేర్చుకోగా మంగళవారం సొంతగూడు బీఆర్‌ఎస్‌లో చేరారు. బికోజీతోపాటు మరికొందరికి డబ్బులు ఇస్తామనడంతో కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బీఆర్‌ఎస్‌కు ద్రోహం చేయడం ఇష్టం లేక మనసు మార్చుకుని వారంతా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ సమక్షంలో మంగళవారం గులాబీ గూటికి చేరారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కట్

- **సీఎం కేసీఆర్ సహకారంతో ప్రగతి వేగవంతం**
- **బీఆర్‌ఎస్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి**
- **కొడకండ్లలో విస్తృత ప్రచారం**




స్కూల్ పిల్లలతో సరదాగా మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి

కొడకండ్ల, నవంబర్ 21 : ''కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, కటిక చీకట్లు చూసినం.. మళ్లీ అలాంటి రోజులు మనకు రావొద్దు.. ఇందుకు ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలి.. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలు అప్పటి రోజులనే గుర్తు చేస్తున్నయి.. కాంగ్రెస్‌కు ఓ టు వేస్తే కటిక చీకట్లు, కరెంటు కోతలే మిగులుతాయి.. సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేశా..బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే అభివృద్ధికి బాటలు వేసినట్లే'' అని బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని రేగుల, ఏడునూతుల, నర్సింగాపురం, రంగాపురం, జీబీ తండా, రామవరం, మొండ్రా యి గ్రామాల్లో జబర్దస్త్ ఆర్టిస్ట్ రాజమౌళి, ఫోక్ సింగర్ కనకవ్వలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు బతుకమ్మలు, బోనాలతో ఎదురేగి ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లోని ప్రచార సభల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఎన్నికలు అనగానే ఎవరెవరో వలస పక్షులు వస్తారని, వారి మాటలకు మన భవిష్యత్‌ను పణంగా పెట్టొద్దన్నారు. ఆలోచనతో ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. కరెంటు కష్టాలు తప్పవన్నారు. నియోజకవర్గంలో తను చేసిన అభివృద్ధిని గుర్తించి మరోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొడకండ్ల మండలకేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన ఆలకుంట్ల విజయ్, కుంచం మోహన్, శివరాత్రి సోమయ్య తదితరులు కాంగ్రెస్ నుంచి మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కుం దూరు వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ, ఎంపీ ధరావత్ జ్యోతి, ఏఎంసీ చైర్మన్ పేరం రాము, టీఎస్‌ఈజీసీ సభ్యుడు అందె యాక య్య, జడ్పీటీసీ కేలోత్ సత్తెమ్మ, రైతు బంధు సమితి మండ ల అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్‌రావు, సర్పంచుల ఫో రం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, వైస్ ఎంపీపీ వీరస్వామి, సొసైటీ వైస్‌చైర్మన్ మేటి సోమరాములు, బీఆర్‌ఎస్ యూ త్ మండల అధ్యక్షుడు దేశగాని సతీశ్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు భూక్యా మం గ్యా, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టాలి

- **మంత్రి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి**
- **రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు**
- **బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులతో సమావేశం**



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రావు

పెద్దవంగర, నవంబర్ 21 : సీఎం కేసీఆర్ సారథ్యంలో పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందని, కాంగ్రెస్ చేతిలో అధికారం పెడితే తెలంగాణ మరో 50ఏళ్లు వెనక్కి పోతుందని, అభివృద్ధికి పట్టం కట్టాలని రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పరగూడెం, అవుతాపురం, పోచంపల్లి, కాన్వాయిగూడెం, గంట్లకుంట, కొరిపెల్లి, చిన్నవంగర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విపక్షాల మోసపూరిత మాటలకు ప్రజలు ఆగం కావద్దన్నారు. నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న మంత్రి దయాకర్‌రావును కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకుడు సోమేశ్వర్‌రావు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ సోమారెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు యాదగిరిరావు, సోమనర్సింహారెడ్డి, సర్పంచులు జమున, మంజుల, భాస్కర్‌రావు, శోభ, ఎంపీటీసీలు రవీందర్‌నాయక్, సబిత, బీఆర్‌ఎస్ నాయకులు సుధీర్‌కుమార్, శ్రీనివాస్, సునీల్‌రెడ్డి, మనోహర్‌గౌడ్, సమ్మయ్య, సుధాకర్, జ్ఞానేశ్వరచారి, సోమన్ననాయక్, రాజుయాదవ్, విజయ్‌పాల్‌రెడ్డి, శేఖర్, రమాదేవి, గోపాల్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బీఆర్‌ఎస్ ముమ్మర ప్రచారం

రాయపర్తి, నవంబర్ 21 : మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోరుతూ మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామాల పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సారథ్యంలో శ్రేణులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. అభివృద్ధిని చూసి మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, మండల నాయకులు గుడిపూడి గోపాల్‌రావు, పూస మధు, ప్రజాప్రతినిధులు గారె నర్సయ్య, కాంచనపల్లి వనజారాణి, ఎండీ నయీం, అయిత రాంచందర్ పాల్గొన్నారు.




గులాబీ గూటికి చేరుతున్న జయరాంతండా యువకులు

## బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

రాయపర్తి, నవంబర్ 21 : మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ ఆధ్వర్యంలో గులాబీ గూటికి చేరారు. మండలంలోని బాలునాయక్‌తండాకు చెందిన బానోత్ భరత్, వెంకన్న, నిఖిల్‌తోపాటు మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన ఆటో యూనియన్ అధ్యక్షుడు మహ్మద్ యాకూబ్‌పాషా, గారె సునీల్‌కుమార్, గుణగాని సంతోష్‌కుమార్ బీఆర్‌ఎస్ కండువాలు కప్పుకున్నారు. మండల నాయకుడు గుడిపూడి గోపాల్‌రావు, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మండల నాయకులు గబ్బెట బాబు, భూక్యా గోవింద్ నాయక్, భూక్యా జగన్‌నాయక్, వాసూనాయక్, చిన్నాల రాజబాబు, బండి రాజబాబు, మంగిశెట్టి రాజు, అమ్జద్‌పాషా పాల్గొన్నారు.

## ప్రత్యేక నిఘాలో ''హోం'' ఈ-బ్యాలెట్ ఓటింగ్..



కొరిపెల్లిలో ఈ-బ్యాలెట్ ఓటింగ్‌ను వినియోగించుకుంటున్న వృద్ధుడు

పెద్దవంగర, నవంబర్ 21 : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ-2023 ఎన్నికల్లో భాగంగా భారత ఎన్నికల సంఘం 80యేళ్లు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించిన నేపథ్యంలో ''హోం'' ఈ-బ్యాలెట్ ఓటింగ్‌ను వినియోగించుకున్నారు. ఈ-బ్యాలెట్ ఓటింగ్‌లో ఎన్నికల ప్రెసిడింగ్ అధికారులు బీ వేణుగోపాల్‌రెడ్డి, గ్రెసి రాణి, పోలింగ్ అధికారులు వెంకటరమణ, రమేశ్, మైక్రో అబ్జర్వర్లు జాను, చంద్రకళ పర్యవేక్షణలో మంగళవారం ఓటింగ్ నిర్వహించారు. మండలంలో 82మంది ఇంటి నుంచి ఓటు వేయడానికి ఫాం-12కి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. కొరిపెల్లి, మోత్యతండా, రామచంద్రు తండా, పోచారం, అవుతాపురం గ్రామాల్లో 80యేళ్ల పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి నుంచే రహస్య ఓటింగ్ పద్ధతిలో పోలీసుల నిఘా మధ్య ఓటును ఈ బ్యాలెట్ ద్వారా వేయించారు. మొత్తాన్ని పోలీసు భద్రత మధ్య వీడియోగ్రఫీ జరిపించిన అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.